తెలంగాణ ప్రజావారధి

ప్రతి అడుగు నిజం వైపు

www.telanganaprajavaradhi.com

తెలుగు దినపత్రిక





హైదరాబాద్ | గురువారం | 19 - 02 - 2026 | ఎడిటర్ : యాదగిరి అవిశెట్టి | పేజిలు : 1


# మున్సిపల్ కౌన్సిలర్లకు సన్మానం



**ప్రజావారధి/మోత్కూరు**

మోత్కూరు మున్సిపాలిటీలో గౌడ సామాజిక వర్గానికి చెందిన కౌన్సిలర్లు గనగాని శైలజనర్సయ్య గౌడ్, బీసు శ్రీకాంత్ గౌడ్, కారుపోతుల వెంకన్న గౌడ్ లను బుధవారం కంఠమహేశ్వరస్వామి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఆలయం వద్ద పూలమాలలు, శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు చెప్పారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు బత్తిని శ్రీనివాస్, బుర్ర కృష్ణ, లోడే యాదయ్య, సూదగాని యాదగిరి గౌడ్, చాపల అంజయ్య, బైరగోని ఉపేందర్, బుర్ర శ్రీనివాస్ గౌడ్, గనగాని చంద్రయ్య, బుర్ర లచ్చయ్య, బుర్ర శ్యాంప్రసాద్, బుర్ర యాదయ్య, లోడే రాజు, బుర్ర నర్సయ్య, బోయిని లచ్చయ్య , బుర్ర రాములు తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్‌ను కలిసిన..

## మోత్కూరు మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకన్న

**ప్రజావారధి/మోత్కూరు**




మోత్కూర్ మున్సిపల్ వైస్ చైర్మన్‌గా నూతనంగా ఎన్నికైన పల్లెర్ల వెంకన్న బుధవారం హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పోరేషన్ చైర్మన్ కాల్వ సుజాతను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు పుష్పగుచ్ఛం అందజేసి, శాలువతో సన్మానించారు. మున్సిపల్ వైస్ చైర్మన్‌గా ఎన్నికైన వెంకన్నను ఆమె సన్మానించి శుభాకాంక్షలు చెప్పారు. నిత్యం ప్రజల్లో ఉండి పని చేయాలని, ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం పాటు పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రతినిధులు ఆనంతుల వెంకటేశ్వర్లు, దామెర సోమయ్య, బండారు రాజేంద్రప్రసాద్, మురారిశెట్టి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



**ప్రజావారధి/మోత్కూరు**

మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు కొండాపురం గ్రామానికి చెందిన మన్నె సత్యనారాయణ మృతి చెందగా బుధవారం కౌన్సిలర్ బీసు శ్రీకాంత్ గౌడ్ ఆయన భౌతికకాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.